Coverage Report: TCS IT Wiz – Hyderabad Edition

**Publication:** Sakshi
**Date:** 02/08/2014
**Edition:** Hyderabad
**Page No:** 14
**Headline:** TCS IT quiz winners

# టీసీఎస్ ఐటీ విజ్ ఫైనల్స్ విజేతలు వీరే

సాక్షి, సిటీబ్యూరో: టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) నిర్వహించిన అంతర్ పాఠశాలల ఐటీ క్విజ్ ఫైనల్స్‌లో ఎస్సార్‌నగర్ శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు విజేతగా నిలిచారు. నగరంలోని 92 పాఠశాలల నుంచి 395 బృందాలు, వెయ్యిమంది విద్యార్థులు ఈ క్విజ్‌పోటీల్లో పాల్గొన్నారు. శుక్రవారం భారతీయ విద్యాభవన్‌లో జరిగిన ఫైనల్స్‌లో శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు సిద్దార్థ్, ఉపమన్యుల టీమ్ విజయం సాధించింది. రీజనల్ స్థాయిలో విజేతలుగా నిలిచిన వీరు డిసెంబర్‌లో ముంబైలో జరగనున్న మెగా ఫైనల్స్‌లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. దేశవ్యాప్తంగా 14నగరాల్లో పాఠశాలల విద్యార్థులకు టీసీఎస్ ఐటీ విజ్ నిర్వహిస్తోందని, ఆయా ప్రాంతాల్లో విజేతలుగా నిలిచిన వారికి ముంబైలో మెగాఫైనల్స్ ఉంటాయని తెలిపారు. విజేతలకు ఐటీశాఖ కార్యదర్శి హరిప్రీత్‌సింగ్, టీసీఎస్ రీజినల్ హెడ్ రాజన్న చేతుల మీదుగా మెడల్స్, ట్రోఫీలను అందజేశారు.



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న ఐటీ శాఖ కార్యదర్శి హరిప్రీత్ సింగ్, టీసీఎస్ రీజినల్ హెడ్ రాజన్న